# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్



**సిద్దిపేట అర్బన్ – ప్రభాత సూర్యుడు :** కామారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ తూచా తప్పకుండా ఆమలు పరచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంకటి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. హర్యానా తమిళనాడు వంటి రాష్ట్రాలలో జనాభా తమాషా బీసీలకు 60 నుండి 70 శాతం వరకు రిజర్వేషన్లు అందుతున్నాయి అన్నారు. కానీ తెలంగాణలో మాత్రం బీసీలు రిజర్వేషన్లను, సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో నిలిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బిసి సంక్షేమ కోసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి మొన్న బడ్జెట్లో 9000 కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదు అన్నారు. కులగరణ చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో తోగుట అనిల్ కుమార్,ఏనుగుల సాయి గుడిసె ప్రభు, వల్లెపు పవన్, భార్గవ్ గౌడ్, నరేందర్ గౌడ్, గుండు వెంకటేష్, సంతోష్ గౌడ్ బత్తిని గణేష్, అరుణ్, చంద్రబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరంగా ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలిగించాలి

- ఎన్టీఆర్ నగర్, చైతన్ నగర్, ముగ్గు వెంకటాపురం ప్రజల డిమాండ్
- స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు కూడా పట్టించుకోని అధికారులు
- గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు




**కల్లూరు – ప్రభాత సూర్యుడు:** ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగిస్తున్న, ప్రమాదకరంగా ఉన్నటువంటి కోనో కార్పస్ ( ఏడు ఆకుల చెట్టు ) చెట్లను వెంటనే తొలగించాలని ముగ్గు వెంకటాపురం గ్రామస్తులు డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం హరిత హారంలో భాగంగా పల్లె, ప్రకృతి వనాల పేరిట రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో ఈ కొనొకార్పస్ మొక్కలను నాటారని తెలిపారు. కానీ ఈ మొక్కలు చూడడానికి అందంగా ఉండి , అతి తక్కువ సమయంలోనే ఏపుగా పెరిగే కోనో కార్పస్ చెట్టు వలన ఊపిరితిత్తుల సమస్యలు ఏర్పడి, ప్రజల ఆరోగ్యాలకు పెను ప్రమాదకారిగా మారుతున్నాయని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అంతరించే ప్రమాదముందని వైద్య నిపుణులే నిర్ధారిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ మొక్కలను నిషేదించిందని, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కూడా వెంటనే తొలగించాలని ఆదేశాలిచ్చిన అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముగ్గు వెంకటాపురం గ్రామా పంచాయతీ పరిధిలో సుమారు 300 చెట్లకు పైగా ఉన్నాయని, వాటిని తొలగించకుండా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు గ్రామా పెద్దలు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలకు హానికారిగాఉన్నకోనోకార్పస్ చెట్లనువెంటనే తొలగించాలని ఎన్టీఆర్ నగర్, చైతన్ నగర్, వెంకటాపురం ప్రజలు కోరుతున్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం,(**ప్రభాత సూర్యుడు**) :పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-16 క్రికెట్ క్రీడాకారుల ఎంపికను నిలిపివేయాలని మైత్రి క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా

- క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజేందర్రెడ్డిని వెంటనే తొలగించాలి
- క్రీడాకారుల ఎంపికలో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు
- నియోజకవర్గానికి ఒక సభ్యుడు చొప్పున నూతన క్రికెట్ సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలి
- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వెంటనే చొరవ తీసుకోవాలి
- క్రీడాకారులకు ప్రోత్సహించే నిధుల గోల్ మాల్ పై విచారణ జరిపించాలి






**సంగారెడ్డి – ప్రభాత సూర్యుడు :** నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-16 క్రికెట్ క్రీడాకారుల ఎంపికను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరు మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రవీందర్ గిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జూబ్లీ క్రికెట్ క్లబ్ మైదానం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇరువురు ప్రభాత సూర్యుడు పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ..గత 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి అనేక అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేసున్నారని ఆరోపించారు. జిల్లా పరిధిలో అండర్-16 క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడని విమర్శించారు. సిద్దిపేట్, సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్గ, జ్వేల్, జోగిపేట్, రామచంద్రాపురం పటాన్ చెరువు తదితర ప్రాంతాల అండర్-16 క్రికెట్ యువ క్రీడాకారులపై రాజేందర్ రెడ్డి వివక్ష చూపుతూ ఎంపికలను ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం అండర్-16 క్రికెట్ క్రీడాకారుల సెలెక్షన్ కమిటీ సభ్యులకు 9 సంవత్సరంల కాల పరిధి ఉందని, ఆ నిబంధనలను తుంగలో తొక్కి గత 35 సంవత్సరాల నుండి రాజేందర్ రెడ్డి ఏకపక్షంగా ఏలుతున్నాడని తెలిపారు. క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో అన్ని ప్రాంతాల క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో సంప్రదించక తనకు అనుకూలమైన వారిని ఎంపిక చేస్తున్నట్లు హనుమంత రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్ క్రీడాకారుల ప్రోత్సాహకంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ ) నుంచి వస్తున్నా నిధులను వెనుక వేసుకుంటున్నాడని ఆరోపించారు. మైత్రి క్రికెట్ క్లబ్ తో సహా ఇతర క్రికెట్ సభ్యులందరము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వెనక ఉన్న రాజకీయ నాయకుల అండదండలతో తమ మాటలను పెడచెవిన పెడుతున్నాడని అన్నారు. ఈ విషయంలో వెంటనే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జోక్యం చేసుకొని విచారణ జరిపి రాజేందర్ రెడ్డిని పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. అలాగే వివిధ ప్రాంతాల క్రికెట్ క్లబ్బుల యువ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి అర్హతలు ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయాలని అన్నారు. ప్రధానంగా నియోజకవర్గానికి ఒక సభ్యుని చొప్పున వెంటనే నూతన క్రికెట్ సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. రాజేందర్ రెడ్డి వలన ఎంతోమంది నైపుణ్యం గల యువ క్రికెట్ క్రీడాకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ విషయమై పటాన్ చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇతర ప్రాంతాల క్రికెట్ క్లబ్బుల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారికి రాతపూర్వకంగా ఆధారాలతో నిరూపించి రాజేందర్ రెడ్డిని తొలగించే వరకు వివిధ రూపాలలో తమ నిరసనలు తెలియజేస్తామని అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గిరి తెలిపారు. తాము తీసుకున్న ధర్నా కార్యక్రమానికి హాజరైన అన్ని ప్రాంతాల క్రికెట్ క్లబ్బుల సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ధర్నాలో మైత్రి క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షుడు కే రాజు,సహాయ కార్యదర్శి , ఎండి ఇషాక్, ప్రచార కార్యదర్శి ఎం సుమన్ లాల్, కోచ్ మరియు మేనేజర్, ఎం పాపారావు సీనియర్ క్రీడాకారులు ఎం నర్సింగ్ రావు, అశోక్, రాజన్ సింగ్ మరియు సిద్దిపేట్ నర్సాపూర్ జోగిపేట్ జహీరాబాద్ సంగారెడ్డి రామచంద్రాపురం తదితర ప్రాంతాల క్రికెట్ క్లబ్బుల సభ్యులు ధర్నాలో పాల్గొని జయప్రదం చేశారని పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, రవీందర్ గిరిలు తెలిపారు. ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్లు అయిన షరీఫుద్దీన్, వై శ్రీనివాస్ గౌడ్, రామరాజుల సమక్షంలో ధర్నా చేయడం విశేషం.

# శరవేగంతో విద్యుత్ పునరుద్ధరణ పనులు

## ఎస్ ఇ ఆదేశాలతో కదిలిన సిబ్బంది

కుక్కునూరు, (**ప్రభాత సూర్యుడు**) : గోదావరి వరదల కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు లైన్లు ను వరద తగ్గుముఖం పడుతుండడంతో ఎస్ ఇ సాల్మన్ రాజ్ ఆదేశాల మేర వరద నీటిలోనే మండల విద్యుత్ శాఖ సిబ్బంది పడవలపై వెళ్లి గోదావరి వరద ముంపు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సోమవారం నాడు మరమ్మత్తులు చేపట్టటం జరుగుతుంది, చిగురుమామిడి నుంచి ఎడవెల్లి వెళ్లే 11 కెవి లైన్ పెట్రోలింగ్ వర్క్ ప్రారంభించారు, జంగారెడ్డిగూడెం ఇ ఇ రాధాకృష్ణ నేతృత్వంలో సిబ్బంది, గోదావరి వరద నీటిలోనే పడవలపై లైను మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది.

# చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్



**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు :** మున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకై ఈ నెల 30వ తేదీన జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ప్రభాత సూర్యుడు ప్రతినిధి: యర గండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004- 025లో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం మల్ కేంద్రం లోని ఓ కన్వెన్షన్ హాల్లో కలుసుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా రోజంతా సంతోషంగా గడిపారు. అప్పట్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, నరసింహ, లక్ష్మీ నరసింహమూర్తి, రవీందర్ రావు, వెంకటేష్, శ్రీనివాస్, లాలూ నాయక్, అటెండర్ లక్ష్మయ్య లను సత్కరించారు. జ్ఞాపికలు అందజేశారు. ఉపాధ్యాయులు అకాల మరణం పొందిన వసంత కుమార్ కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఏళ్ల క్రితం చేసిన అల్లరి, గడచిన రోజులు, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, జీవనోపాధి మార్గాలు అన్నీ పంచుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. పూర్వ విద్యార్థులు లింగస్వామి, కందుకూరి రమేష్, ఉప్పునూతల రాములు, తోకల యాదయ్య,సతీష్,షరీఫ్, అజిత్, పరమేష్, విశ్వరూపం, శ్రీనివాస్, ఆవంచల దామోదర్, వాస సంతోష్, రేవల్లి జంగయ్య, శంకరాచారి, మల్కాజి, కవిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# విధినిర్వాహణలో విద్యుత్ ఉద్యోగుల పనితీరు సూపర్

## విద్యుత్ఉద్యోగుల ప్రతిభకు నీరాజనాలు పలుకుతున్న ప్రజలు

వి.ఆర్.పురం, (**ప్రభాత సూర్యుడు**) : విధినిర్వాహణలో విద్యుత్ ఉద్యోగుల ప్రతిభకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.అసలే వరదలు ఆపై భారీ వర్షాలు,ఐనాఎక్కడా తగ్గలేదు,విలీన మండలాల ప్రజలకు,వరదల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యాలు కల్పించి శభాష్ అనిపించారు

